క్లుప్తంగా

హెల్త్ అసిస్టెంట్లను నియమించాలి

మరిపెడ రూరల్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని ఖాళీగా ఉన్న మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (ఎంపీహెచ్ఏ) మేల్ ఉద్యోగులను నియమించాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మరిపెడలో డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్‌ను ఆదివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గుగులోతు మంగీలాల్, ఆంగోతు రాంమూర్తి, రాజేశ్వర్‌రావు, తేజావత్ రవికుమార్, వీరబాబు, వెంకట్రామ్, చందులాల్, జాగన్, బాలు, మల్సూర్‌లు ఉన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

కురవి: మండలంలోని కంచర్లగూడెంలో ఎంపీ మాలోత్ కవిత సహకారంతో మంజూరైన రూ.5లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

కేసముద్రం: మహబూబాబాద్ ఎమ్మెల్యేగా డాక్టర్ మురళీనాయక్ గెలిచిన సందర్భంగా ఆదివారం మండలంలోని ఉప్పరపల్లిలో ముత్యాలమ్మ ఆలయంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కట్ల పాపయ్య ఆధ్వర్యంలో మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా మురళీనాయక్ గెలిస్తే ముత్యాలమ్మ తల్లి వద్ద పండుగ చేస్తానని మొక్కినట్లు పాపయ్య తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే సమక్షంలో 101 కొబ్బరికాయలను కొట్టినట్లు తెలిపారు.ఏకలవ్య సంఘం జాతీయ అధ్యక్షుడు రాయపురం సాంబయ్య, సంపత్, మల్లయ్య, వెంకన్న, కేతిరి ఉపేందర్, కట్ల మహేష్, ఎల్లేష్, రాజేష్ పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి కుసుమ సూర్యానారాయణ బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వెళ్లగా ఆయనను సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఆదివారం ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. సుదీర్ఘకాలం జిల్లాలో ఉద్యానరంగానికి సూర్యనారాయణ అత్యుత్తమైన సేవలందించి అందరి మన్ననలు పొందారని అధికారులు పేర్కొన్నారు.

ఇసుకకు అనుమతివ్వాలి

చిన్నగూడూరు : సొంతింటి నిర్మాణాలకు ఇసుక అనుమతివ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఎడ్ల మల్లయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఉగ్గంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్ రూం ఇండ్లకు ఇసుక అనుమతి లేకపోవడంతో ఇంటి నిర్మాణాలు నిలిచిపోయాయన్నారు.కార్యక్రమంలో కార్మిక సంఘం సభ్యులు నాగెల్లి కరుణాకర్, వెంకన్న, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

దంతాలపల్లి : మండలంలోని రామానుజపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధర్మారపు ఉప్పలయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌బాబు ఆదివారం ఉప్పలయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సూర్యాపేట జిల్లా వైస్‌చైర్మన్ దీపిక యుగేందర్ రావు, దంతాలపల్లి, తుంగుతుర్తి ఎంపీపీలు ఒలాద్రి ఉమామల్లారెడ్డి, ఎంపీపీ కవిత రాములు, ఎస్ఏ రజాక్, నాగయ్య, లింగయ్య, యాదగిరి ఉన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీ మదర్సా ఇస్లామియా మిస్ హో జుల్ ఉలూంలో మహిళలకు కుట్టుమిషన్లు, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను ఆదివారం అందజేశారు. మదర్సా నిర్వాహకులు, ముస్లిం మత పెద్ద మౌలానా అబ్దుల్ లతీఫ్ రషీది మాట్లాడుతూ ఇలియాజ్ మహమ్మద్ ఉస్మాన్ జిద్దా 20 కుట్టుమిషన్లు, 2 తోపుడు బండ్లను అందజేయగా వాటిని పంపిణీ చేశామని తెలిపారు. ముస్లిం మతపెద్దలు ముఫ్తీ అబ్దుల్ కరీం, ముఫ్తీ ఆలంగీర్, షేక్ యూసుఫ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ పాషా పాల్గొన్నారు.

బిర్యానీ సెంటర్‌పై యువకుల వీరంగం

దంతాలపల్లి : మండలకేంద్రంలోని వరంగల్ -ఖమ్మం జాతీయ రహదారిపై ఉన్న బిర్యానీ సెంటర్‌పై దంతాలపల్లికి చెందిన కొంతమంది యువకులు వీరంగం సృష్టించారు. స్థానికుల కథనం ప్రకారం.. మద్యం మత్తులో ఉన్న యువకులు బిర్యానీసెంటర్ దగ్గరు వెళ్లి గొడవ సృష్టించారన్నారు. బిర్యానీ సెంటర్ యజమాని యువకులకు భయపడి తలుపులు వేసుకోగా యువకులు తలుపులు తన్ని, కుటుంబ సభ్యులపై దాడి చేశారు. వండిన బిర్యానీ, సామాను, పాత్రలు చిందరవందర చేశారు. గమనించిన వాహనదారులు, స్థానికులు పోలీస్‌లకు సమాచారం తెలుపగా అక్కడికి సిబ్బందితో చేరుకున్న ఎస్సై కరుణాకర్ యువకులను తరలించే ప్రయత్నం చేసిన మద్యంమత్తులో ఉన్న యువకులు వినకుండా పోలీస్‌లపై దాడికి యత్నించారు. సంఘటన స్థలాన్ని తొర్రూరు డీఎస్పీ సురేష్ సందర్శించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


నెల్లికుదురు: ఇటుక బట్టీల వద్ద పోలియో డ్రాప్స్ వేసిన అనంతరం గుర్తు వేస్తున్న వైద్యాధికారి


డోర్నకల్ : పోలియో చుక్కలు వేస్తున్న చైర్మన్ వీరన్న


మరిపెడ రూరల్ : తండా ధర్మారంలో..


గార్ల : పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

రెండు చుక్కలు..నిండు నూరేళ్లు

అప్పడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయడం ద్వారా నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటారని, పోలియో రహిత సమాజ స్థాపనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం కురవి, గార్ల, మహబూ బాబాద్ టౌన్, మహబూబాబాద్ రూరల్, డోర్నకల్, మరిపెడ, మరిపెడ రూరల్, నెల్లికుదురు, కేసముద్రం, గంగారం, దంతాలపల్లి, గూడూరు, బ య్యారం, చిన్నగూడూరు, నర్సింహులపేట, పెద్దవంగర, తొర్రూరు మండల కేంద్రాల్లో, మండలా ల్లోని ఆయా గ్రామాల్లో, ముఖ్య కూడళ్లలో జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమంలో వారు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


కురవి: చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్


నర్సింహులపేట : సబ్‌సెంటర్‌లో పోలియో డ్రాప్స్ వేస్తున్న ఎస్సై సతీష్


కురవి : గుడిలో డ్రాప్స్ వేస్తున్న డాక్టర్ విరాజిత


కేసముద్రంలో ఎంపీపీ చంద్రమోహన్


గౌరారంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ అంబరీష


మహబూబాబాద్ బాపూజీ స్కూల్ సెంటర్‌లో పోలియో డ్రాప్స్ వేస్తున్న సిబ్బంది


మహబూబాబాద్ రూరల్ : రేగడి తండలో పోలియో డ్రాప్స్ వేస్తున్న ఎంపీటీసీ బద్రిచంద్రు


పెద్దవంగర: చిట్యాలలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి


తొర్రూరు రూరల్ : టీక్యాతండాలో పోలియో చుక్కలు వేస్తున్న శ్రీనివాస్


మరిపెడ : పోలియో చుక్కలు వేస్తున్న కౌన్సిలర్ పరశురాములు


చిన్నగూడూరు : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ పద్మ


నెహ్రూసెంటర్ : సంచార జాతుల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది


దంతాలపల్లి : పెద్దముప్పారంలో పోలియో డ్రాప్స్ వేస్తున్న నోడల్ విద్యాశాఖాధికారి శ్రీదేవి


గూడూరు: తీగలవేణి పీహెచ్‌సీ సెంటర్‌లో పోలియో డ్రాప్స్ వేస్తున్న నాగేశ్వర్‌రావు

జాతరలో భక్తులకు సేవలందించాలి

- విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్
- వీరభద్రస్వామి జాతర పోస్టర్ల ఆవిష్కరణ
- బాధ్యతలు చేపట్టిన ఉత్సవ కమిటీ

కురవి: మహాశివరాత్రి నుంచి ప్రారంభమయ్యే భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి కల్యాణమహోత్సవానికి వచ్చే భక్తులకు సేవలందించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ సూచించారు. ఆదివారం ఆయన వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఆలయ మండపంలో ఆయనకు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈఓ సత్యనారాయణ జాతర ఉత్సవ కమిటీ(ధర్మకర్తల మండలి) సభ్యులను పరిచయం చేసి బాధ్యతలను అప్పగించారు. ఈనెల 7 నుంచి ఈనెల 22 వరకు ఉత్సవ కమిటీ సభ్యులుగా కొనసాగనున్నట్లు ఈఓ తెలిపారు. అనంతరం జాతర పోస్టర్లను ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ఆలయ చైర్మన్‌గా కొర్ను రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలుగా బాలగాని శ్రీనివాస్, కుదురుపాక ఉప్పలయ్య, బందెల సంజీవరెడ్డి, దొంగలి జనార్దన్‌రెడ్డి, భూక్య భక్షా, గడీల బిక్షపతి, చిన్నం గణేష్, ప్రొద్దుటూరి సత్యనారాయణ, భూక్య శక్రు, గుగులోత్ సోమ్లా, వెంపటి శ్రీను, తీగుల్ల వెంకటేష్‌గౌడ్, కాసుల మల్లికార్జున్ బాధ్యతలు స్వీకరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, ఎస్.రాజేందర్‌కుమార్, ఎర్ర నాగేశ్వర్‌రావు, కాలం రవీందర్‌రెడ్డి, కొప్పుల వెంకటరెడ్డి, గొల్లపల్లి రజనీకాంత్, మోహన్‌రావు, వీరభద్రం, రమేష్‌నాయక్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాజోలులో జరిగిన కాటమయ్య వేడుకల్లో విప్ పాల్గొన్నారు.


జాతర పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్

టీయుడబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ

మండలంలోని కందికొండ స్టేజీ వద్ద ఫంక్షన్‌హాల్‌లో ఐజేయు జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణ ప్రెస్ అకాడమి చైర్మన్‌గా నియామకంపై టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ పాల్గొని కేక్ కట్ చేసి డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధక్ష, కార్యదర్శులు చిత్తనూరి శ్రీనివాస్, గాడిపల్లి శ్రీహరి, బేతమల్ల సహదేవ్, పూర్ణచందర్, మండల నాయకులు సురేష్, వీరన్న, సుధాకర్, ప్రభాకర్, పాల్గొన్నారు.

దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాజుయాదవ్

గార్ల: రాష్ట్రంలో యాదవుల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో సీట్లు కేటాయించాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలో జరిగిన యాదవ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర జనాబాలో 17 శాతం యాదవులు ఉన్నారని, యాదవుల జనాభా ప్రకారం కనీసం రాష్ట్ర మంత్రివర్గంలో యాదవులకు చోటు కల్పించకపోవడం బాధాకరం అన్నారు. అదే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెలు వస్తాయని అనేక మంది యాదవులు బయట అప్పు చేసి డీడీలు తీశారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక యాదవుల గొర్రెల పంపిణీ గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కలెక్టర్, పాలకులు స్పందించి కట్టిన డీడీ డబ్బులను వెంట నే యాదవులకు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడిగా వీరన్న



దంతాలపల్లి : మండలకేంద్రం ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడిగా బొల్లు వీరన్న యాదవ్ ఆదివారం ఎన్నికయ్యాడు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు, గ్రామపార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన కమిటీ ఎన్నిక జరిగిందన్నారు. ఉపాధ్యక్షుడిగా సాధు భిక్షంరెడ్డి, కార్యదర్శిగా ధర్మారపు వెంకన్న, కోశాధికారిగా నెల్లూరి రవి, 12 మంది సభ్యులతో కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

7న శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభ

మహబూబాబాద్ రూరల్ : అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభ ఈ నెల 7న నిర్వహించనున్నట్లు పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గుజ్జు కృష్ణవేణి అన్నారు. మండలంలోని కంబాలపల్లిలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ సభ పోస్టర్లను ఆదివారం ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినం అంటే సంబరాలు, ఉత్సావాలు జరుపుకోవడం కాదని, చెమట చుక్కల్ని అదృశ్యశక్తులు హరిస్తున్నప్పుడు మహిళలు సంఘటితంగా పోరాడిన రోజు అన్నారు. ప్రధాన వ్యక్తగా పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య హాజరవుతున్నందున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకురాలు పాముల కళమ్మ, కందుకూరి యశోద, చందా లక్ష్మి, మర్రి ఉమా, బచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న గుజ్జు కృష్ణవేణి

మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న మామిండ్ల సాంబలక్ష్మి

నెహ్రూసెంటర్ : ఈ నెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మహిళా సమాఖ్య ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను అరికట్టాలని, మహిళ హక్కులను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. 7న జిల్లా కేంద్రంలో సభ నిర్వహిస్తున్నామన్నారు. సభకు మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకురాళ్లు ఎండి. అలీమా, పద్మ, రాణి, మాధవి పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ నాకే ఇవ్వాలి

కేసముద్రం: ఏకలవ్య(ఎరుకల) సామాజిక వర్గానికి చెందిన నాకే మహబూబాబాద్ ఎంపీ టికెట్ ఇవ్వాలని ఏకలవ్య సంఘం జాతీయ అధ్యక్షుడు రాయపురం సాంబయ్య కోరారు. ఆదివారం ఉప్పరపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో గత 30 ఏళ్లుగా కష్టపడి పనిచేస్తున్నానన్నారు. అధి ష్టానం తనకే టికెట్ ఇస్తుందనే నమ్మకం నాకు ఉందని అన్నారు.

సంక్షిప్త సమాచారం

అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి



నర్సింహులపేట: అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని, ఆయన విధానాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని రిటైర్డ్ ఐఆర్ టీఎస్ డాక్టర్ భరత్ భూషణ్, ఓయూ ప్రొఫెసర్ ఖాసిం అన్నారు. మండలంలోని జయపురంలో నూతనంగా కేవీపీఎస్, అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బాల్యం నుంచి వివక్షను ఎదుర్కొంటూ అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా ఉందన్నారు. విగ్రహ ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షుడు మందుల యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, సామాజిక వేత్తం గోపాల్, విగ్రహ దాతలు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

మరిపెడ/ మరిపెడ రూరల్: మార్చి 7న మహబూబాబాద్ పార్లమెంట్ సదస్సుకు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నందున సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. మరిపెడలోని ఆర్ అండ్ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జినక స్వామి, సీమ సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అనిల్‌కుమార్ హాజరై మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన వాదనలు ముగిశాయని, తీర్పు కోసం యావత్ మాదిగ సమాజం ఎదురు చూస్తుందన్నారు.

అ 'పూర్వ' సమ్మేళనం



కేసముద్రం: కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్‌లో చదివిన 2004–05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని, ఆటాపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం పాఠాలు బోధించిన గురువులును ఘనంగా సన్మానించారు.

ఖాళీలను భర్తీ చేయాలి

గార్ల: స్థానిక సీహెచ్‌సీలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల డాక్టర్ల డిప్యుటేషన్లు రద్దు కావడంతో ఆస్పత్రిలోని 8 మంది డాక్టర్లు వెళ్లిపోగా, కేవలం ఇద్దరు విధులు నిర్వహిస్తున్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్‌తో మాట్లాడి ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయించి రోగులకు మెరుగైన వైద్యసేవలు అందేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారన్నారు.

వైభవంగా బాలకుమారస్వామి జాతర



గంగారం : మండలంలోని మడగూడెం గ్రామశివారులోని కిష్టాపురంలో చుంచ వారి ఇలవేల్పు బాలకుమారస్వామి జాతర వైభవంగా ప్రారంభమైంది. రెండోరోజు బాలకుమారస్వామి గద్దెల మీద నిలపడంతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు గంగ స్నానం, రాత్రి 2 గంటలకు గుడి మెలుగుట తెల్లవారు జామున 4 గంటలకు హారానికి వెళ్లట కార్యక్రమాలు జరిగాయి. జాతరను పురస్కరించుకొని గ్రామంలో వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. జాతర నిర్వహణ కమిటీ చుంచ వంశీయులు సీమ కుమారుడు రాజశేఖర్, పెద్ద వడ్డేలు పెండకట్ల వంశీయులు, పడిగ వడ్డెలు యాప వంశీయులు, తలపతులు చుంచ వంశీయులు, అర్దిబిడ్డ రావుల వంశీయులు పూజలో పాల్గొన్నారు.

క్రైం న్యూస్

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

డోర్నకల్: నాలుగు నెలల క్రితం తాటిచెట్టుపై నుంచి పడి గాయాలపాలైన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. స్థానిక సీఐ ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామానికి చెందిన మామిండ్ల లక్ష్మీనారాయణ(38) గత సంవత్సరం నవంబర్ 23న తాటిచెట్టుపై నుంచి జారి కిందపడడంతో గాయాలపాలయ్యాడు. గత నాలుగు నెలలుగా ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి లాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, ఖమ్మం ఆస్పత్రిలో మృతదేహా పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.

లింగ్యాతండాలో వృద్ధ రైతు..


భీమా (ఫైల్)

కురవి: కుటుంబ కలహాలతో గుగులోత్ భీమా(63) వృద్ధ రైతు గత మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు సీ రోలు ఎస్సై విజయ్‌రాంకుమార్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. మండలంలోని బలపాల శి వారు లింగ్యాతండాకు చెందిన గుగులోత్ భీమా సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపాతండా జీపీ సమీపంలో ఓ రైతుకు చెందిన పంట భూమిని కౌ లుకు తీసుకుని సాగుచేస్తున్నాడు. ఈ క్రమంలో ఆ చేను వద్దకు ఈనెల 1న వెళ్లిన భీమా అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పా ల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న అతడి పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. కాగా కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

బయ్యారం: పెట్రోల్ కోసం టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం బయ్యారంలో చోటుచేసుకుంది. బయ్యారం గ్రామానికి చెందిన బోనగిరి శేషయ్య పెట్రోల్ కోసం టీవీఎస్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్‌తోనే తండాల అభివృద్ధి

మరిపెడ రూరల్ : కాంగ్రెస్ పార్టీతోనే గిరిజన తండాల అభివృద్ధి జరుగుతుందని పార్టీ మండల కార్యదర్శి బానోతు శరత్ అన్నారు. మండలంలోని గుర్రప్పతండ గ్రామ పంచాయతీ పరిధిలో సీసీరోడ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు ఉపాధి నిధులు మంజూరయ్యాయి. ఈ సీసీ రోడ్ల నిర్మాణ పనులను తండ నాయకులతో కలిసి శరత్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు రమేష్‌నాయక్, ఎంపీటీసీ బానోతు రామన్న, కాంగ్రెస్ నాయకులు హళావత్ శంకర్, బానోతు వెంకన్న, బిచ్య, తిరుపతి, సంతోష్, బాలు, రాందాస్, హరికిషన్, స్వామి, మంగ్యా, ప్రకాష్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్ పాషా, (S.R) : 7997958185
ఐ. సతీష్ (S.R) (డోర్నకల్) : 9640394736
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646